జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం, జూన్ 1, 2024 పేజీలు : 06

అంజన్న క్షేత్రంలో

## నేడే పెద్ద హనుమాన్ జయంతి



మల్యాల, మే 31 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో జూన్ 1 తేదీ శనివారం పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరగనున్నాయి,కోరికలు తీర్చ కొంగు బంగారమైన ఆంజనేయ స్వామికి ముడుపు కట్టి భక్తితో మండల 41 రోజులు,అర్ధ మండల 21 రోజులు,పావు మండల 11 రోజుల దీక్షలు తీసుకున్న స్వాములు భక్తి తో తమ శక్తి కొద్ది కొలిచి దీక్షా నియమాలు పాటించి స్వాములు భక్తులు ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, చత్తీస్ గడ్ రాష్ట్రంలోని నలుమూలల నుంచి వేల సంఖ్యలో పాదయాత్రతో శుక్రవారం సాయంత్రం నుంచి కొండపైకి చేరుకొని శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకోనున్నారు.

**జయంతి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు**

మే 31వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు యజ్ఞశాలలో హోమము, నవగ్రహ ఆరాధన,సుందరకాండ పారాయణము,అభిషేకము,సహస్రనామార్చన, మహానివేదన,మంత్రపుష్పము,తీర్థ ప్రసాద వినియోగము.సాయంత్రం 5 గంటలకు

మిగతా 2లో..

- దారులన్నీ కొండగట్టు అంజన్న వైపే
- కాషాయమయమైన అంజన్న క్షేత్రం
- రామ హనుమ నామస్మరణలతో మారుమోగిన అంజన్న క్షేత్రం



## క్రీడాకారులు అథ్లెటిక్స్ పోటీలలో రాణించాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అభినందన**



వేములవాడ, మే 31, (ప్రజాజ్యోతి): క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రీడాకారులను వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ నుంచి వారి ప్రయాణాన్ని జండా ఊపి

మిగతా 2లో..



2లో..

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

## నివారణ చర్యలు చేపట్టాలి

- నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలి
- పట్టణాల్లో ఉన్న మేజర్ డ్రైయిన్ డీసిల్టింగ్ పూర్తి చేయాలి
- ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్ట్ కిట్లు ఉంచాలి
- పాతబడిన, కూలిపోయే స్థితిలో ఉన్న కట్టడాలను తొలగించాలి
- నాలాల పై ఉన్న అక్రమ కట్టడాలు తోలగించాలి
- రాబోయే వర్షాకాలం సీజనల్ వ్యాధుల నియంత్రణపై అధికారులతో సమావేశం
- కలెక్టర్ అనురాగ్ జయంతి

రైతులు విభిన్న రకాల

## పత్తి విత్తనాలను వాడాలి



ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో : రైతులు విభిన్న రకాల కంపెనీల పత్తి విత్తనాలను సాగుకు వాడాలని, ఒకే రకంపై ఆధార పడవద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో వైష్ణవి, మార్కెట్ రోడ్ లోని రెడ్డి విత్తనాలు, పురుగు మందుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పత్తి విత్తనాల విక్రయాలపై దుకాణ యజమానుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఏ రకం పత్తి విత్తనాలను రైతులు అధికంగా కొంటున్నారని అడిగి తెలుసుకు న్నారు. ఎందుకు ఒకే విధమైన పత్తి

- ఒకే విత్తనంపై ఆధారపడవద్దు
- లైసెన్స్ డు దుకాణాల్లోనే విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేయాలి
- రసీదులు తప్పకుండా భద్రపరుచుకోవాలి.
- విత్తనాల కొరత రావద్దు
- రైతులు ఇబ్బందులు పడకుండా చూడండి
- కలెక్టర్ పమేలా సత్పతి
- కరీంనగర్లో ఆకస్మికంగా విత్తనాలు, పురుగుమందుల ఏజెన్సీల్లో తనిఖీ



## అంజన్న క్షేత్రంలో నేడే పెద్ద హనుమాన్ జయంతి



మొదటిపేజీ తరువాయి..

కుంకుమార్చన సహస్రనామార్చన (పుష్పాలతో),పారాయణాలు, హోమము,ల్మహానివేదన,తీర్ధ ప్రసాద వినియోగము వాహనాల పూజల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేకప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కాళ్లకు బబ్బా లేకుండా పట్టీలు,వస్త్రాలు చుట్టుకుని చేతిలో హనుమాన్ కాషాయ జెండాలు పట్టుకుని అంజన్న ఆలయానికి చేరుకుంటున్నారు. ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా లక్షలాది మంది స్వామివారిని దర్శించుకోవడానికి వస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వేకువ జాము నుంచే భక్తుల రాకతో రామనామ స్మరణతో కొండగట్టు పరిసరాలు మారుమోగుతున్నాయి,దీక్షా స్వాములు భక్తులు కొండపైకి చేరుకొని తలనీలాలు సమర్పించుకొని కోనేటిలో పుణ్య స్థానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకొని స్వామివారిని ర్శించుకుంటున్నారు. కాలిక నడకన వచ్చే స్వాములకు కాళ్లకు బబ్బా లేకుండా పట్టీలు,వస్త్రాలు చుట్టుకుని చేతిలో హనుమాన్ కాషాయ జెండాలు పట్టుకుని అంజన్న ఆలయానికి చేరుకుంటున్నారు. శనివారం పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా శుక్రవారం సాయంత్రం నుంచి భక్తులు కొండపైకి చేరుకొని శనివారం సాయంత్రం వరకు నిరంతరంగా దీక్షా స్వాములు భక్తులు స్వామివారిని అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణ అధికారి కృష్ణ ప్రసాద్ తెలిపారు.

### క్రీడాకారులు అథ్లెటిక్స్ పోటీలలో రాణించాలి



మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 40 మంది క్రీడాకారులు ఎంపికవడం చాలా గర్వించదగా విషయమన్నారు. దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉందని చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు జిల్లాలో మాస్టర్ అథ్లెట్స్ అంతర్జాతీయ క్రీడల్లో పాలు పంచుకోవడం అభినందనీయం . క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి ..యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తిని నిజ జీవితంలో అలవర్చుకుంటు ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.వారు ఎంచుకున్న క్రీడా రంగాల్లో రాణిస్తూ ముందుకు పోవాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దారుణ్యంతో పాటు మానసిక ఉల్లాసము కలుగుతుందన్నారు. క్రీడాకారులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడం వలన క్రీడాకారుల మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్రపంచంలోనే ఇతర క్రీడాకారులతో పోటీపడుతూ అందులో విజయం సాధించి మన ప్రాంతానికి ఒక గొప్ప పేరు తేవాలని అన్నారు. గతంలో మన ప్రాంతంలో వాలీబాల్ కబడ్డీలకు టోర్నమెంట్లు నిర్వహించమని రానున్న రోజుల్లో కూడా నిర్వహిస్తామన్నారు.. ఒక గ్రామీణ ప్రాంతం నుండి వచ్చినవాడిగా క్రీడాకారులకు అనునిత్యం ప్రోత్సాహం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్,నాయకులు అన్నారం శ్రీనివాస్ మరియు క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలి

రాజన్న సిరిసిల్ల, మే 31, (ప్రజాజ్యోతి): రాబోయే వానా కాలం లో మన జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాబోయే వర్షాకాలం సీజన్ సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ పి గౌతమితో కలిసి జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులో మీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించాలని , అక్కడ నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జూన్ 7 నాటికి ప్రతి గ్రామం వారిగా, ప్రతి మున్సిపల్ వార్డు వారిగా నీరు నిలువ ఉండే ప్రాంతాల వివరాలు సమర్పించాలని, ప్రతి మంగళ/ శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమంలో వాటర్ లాగిన్ పాయింట్ల మరమ్మత్తుకు గ్రామీణ ఉపాధి హామీ నిధులు వినియోగించుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి వారం నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించాలని, నీరు అధికంగా నిలువ ఉన్న ప్రాంతాల్లో యాంటీ లార్వా స్ప్రే చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పట్టణాల్లో ఉన్న మేజర్ డ్రైయిన్లను డీసెల్టింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాల చే అవసరమైన మేర ఆయిల్ బాల్ తయారుచేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అక్కడ అధికంగా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆకస్మికంగా కురిసే భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మానేరు, మూల వాగుల ప్రవాహాలు అంతరాయం కలగకుండా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్ట్ లు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న పాడైపోయిన భవనాలు, పాతబడిన భవనాలను తొలగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి మంగళ వారం మరియు శుక్రవారం డ్రై డే కార్యక్రమం కింద నిల్వ ఉన్న నీరు తొలగించాలని, ఇంటిలో నీరు నిల్వ ఉంచుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో రెగ్యులర్ ఫాగింగ్ నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. నాలాల పై ఉన్న అక్రమ నిర్మాణాలను ,కట్టడాలను తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో ఉమారాణి, మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అవినాష్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ సుమన్ మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు విభిన్న రకాల పత్తి విత్తనాలను వాడాలి

మొదటిపేజీ తరువాయి..

విత్తనాన్ని కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రొఫార్మా ప్రకారం రైతుల వివరాలు నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రెడ్డి ఏజెన్సీలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుతో వ్యవసాయ అధికారితో ఫోన్లో మాట్లాడించి వివరాలు తెలుసుకున్నారు. ఆయన చెప్పిన వివరాలు.. దుకాణంలో ఉన్న వివరాలను జిల్లా కలెక్టర్ సరి చూసుకున్నారు. రైతుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. పత్తి విత్తనాల ప్యాకెట్లను స్వయంగా పరిశీలించారు. వాటికి సంబంధించిన ధర, ఎంత వెయిట్, ఉంటుందని వివరాలను కనుక్కున్నారు. అలాగే గోదాముల్లో నిల్వ ఉంచిన పత్తి విత్తనాల బ్యాగులు, వరి విత్తనాల బ్యాగులను పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి విత్తనాలను నిబంధనలను ప్రకారం విక్రయించాలని సూచించారు. రైతులు ఒకే రకమైన పత్తి విత్తనాన్ని ఎక్కువగా వాడవద్దని, విభిన్న రకాలను పంటల సాగులో వాడాలని పేర్కొన్నారు. విత్తనాలు, పురుగుమందుల కొరత రాకుండా ముందు జాగ్రత్తగా ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. వ్యాపారులు నిబంధనలను పాటించాలని, లైసెన్సులను గడువు దాటక ముందే రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించారు. రైతులు లైసెన్సులు కలిగిన వ్యాపారుల వద్దే విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసే సమయంలో రసీదులు తప్పకుండా తీసుకుని భద్రపరుచుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపారులు, వ్యవసాయ అధికారులపై ఉందని చెప్పారు. రైతులు లైసెన్సులు లేని వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, కరీంనగర్ ఏడిఏ రణధీర్ రెడ్డి, అర్బన్ వ్యవసాయ అధికారి హరిత, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పట్టణంలో లారీ బీభత్సం





**మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్**

సుల్తానాబాద్ మే 31 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణంలో లారీ బీభత్సం సృష్టించింది. పూసల చౌరస్తా వద్ద ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన లారీ.. అంతటితో ఆగిపోకుండా వాహనంపై ప్రయాణిస్తున్న ప్రయాణికులపై రోడ్డు పక్కనే పానీ పూరి అమ్ముకుంటున్న బండిని ఢీ కొట్టి డివైడర్ దాటి ఎదురుగ ఉన్న షాప్ లపై దూసుకుని వెళ్ళగా షాప్ ముందు ఉన్న ఐదు బైకులు నలిగిపోయాయి బైక్ పై వెళ్తున్న కుటుంబ సభ్యులను ఢీకొట్టడంతో నజీమా (35) దిల్సన్ (15) కు తీవ్ర గాయాలు కాగా యూసఫ్ (40) స్వల్ప గాయాలు కాగా వారిని అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి హైదరాబాద్ వెళుతుండగా సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన వారిని ఆసపత్రికి తరలించారు ఈ ఘటన డ్రైవర్ మద్యం మత్తులో ఉండడం వలన ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు మధ్యమధ్యలో ఉన్న డ్రైవర్ని స్థానికులు చితకబాదారు సమాచారం అందుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్ లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని ప్రమాద ప్రాంతాన్ని పెద్దపెల్లి సిఐతో కలిసి పరిశీలించారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

## ఆర్ఎస్ఐ వేణుగోపాల్ పదవి విరమణ



రాజన్న సిరిసిల్ల, మే 31, (ప్రజాజ్యోతి): 17వ బెటాలియన్ కు చెందిన ఆర్ఎస్ఐ వేణుగోపాల్ శుక్రవారం పదవి విరమణ పొందారు. 1 9 8 2 వ బ్యాచ్ కి చెందిన వేణుగోపాల్ 42 సంవత్సరాలు పోలీస్ వృత్తిలో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా 17వ బెటాలియన్ కమండెంట్ ఎస్ శ్రీనివాసరావు సన్మానం చేసి, వారికి పదవి విరమణ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా కమాండెంట్ ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రిటైర్మెంట్ అనేది ఒక వ్యక్తి జీవితంలో ఒక ప్రధాన అంశం, ఇది వారి కెరీర్ ముగింపును సూచిస్తుందన్నారు. ఇన్ని సంవత్సరాలు ఎంతో నిజాయితితో, నిబద్ధతతో, ఆరోగ్యముతో విధులు నిర్వహించారని, ఇకపై కూడా ఈయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమండెంట్ ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## వేముల కిష్టయ్య సేవలు అభినందనీయం

హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : తహశీల్దార్ కార్యాలయంలో స్పెషల్ ఆర్ఐగా వేముల కిష్టయ్య అందించిన సేవలు అభినందనీయమని డిప్యూటి కలెక్టర్ శ్రీధర్ కొనియాడారు. హైదరాబాద్ లోని ఆసిఫ్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో స్పెషల్ ఆర్ఐగా పని చేస్తున్న కిష్టయ్య పదవీ విరమణ పొందారు. శుక్రవారం పదవీ విరమణ సన్మాన సభలో వేముల కిష్టయ్యను ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, బంధువులు శాలువ, పుష్పగుచ్చాలతో సన్మానించి ఉద్యోగ ధర్మంలో అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిప్యూటి కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ అనేది సహజమన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో వేముల కిష్టయ్య తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారని కొనియాడారు. ప్రజలతో మమేకమై తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తూ మంచి పేరు సంపాదించుకోవడం గొప్పతనం అన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులు సామాజిక, సేవ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని, శేష జీవితం వందేళ్లు విరజిల్లాలని ఆకాంక్షించారు. తోటి ఉద్యోగులు కిష్టయ్యతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఆయన అందించిన సేవలను కొనియాడారు.



ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి, డిప్యూటి తహశీల్దార్ గంగాప్రసాద్, సునీల్, ఉద్యోగులు, కిష్టయ్య కుటుంబ సభ్యులు పద్మ, కృష్ణమూర్తి, ప్రతిమ, వేణు, ప్రశాంత్, శృతి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ జాహేద్పాషా

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 31: క్యాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పథకం పనినిసద్వినియోగం చేసుకోవాలనితహసిల్దార్ జహీద్ పాషాప్రజలకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో శుక్రవారం రోజున గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామ సభలో పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రమేష్ ఫీల్డ్ అసిస్టెంట్ డి శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు

### సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు

## రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి సమర్పించాలి

### జిల్లా సహకార అధికారి శ్రీ మాల




పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –31: సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి సమర్పించాలని జిల్లా సహకార అధికారి శ్రీ మాల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 7 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు, 3 లేబర్ కాంట్రాక్టర్ సహకార సంఘాలకు ఎన్నికలను తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ జూన్ 6 నుంచి 28 మధ్యలో నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కాలపరిమితి ముగియబోయే ఇతర సహకార సంఘాలు, వారి సంబంధిత ఫంక్షన్ రిజిస్ట్రార్లు, వారి యొక్క సంఘాల ఎన్నికల ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ హైదరాబాద్ వారికి సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ



ఇల్లంతకుంట మే 31 (ప్రజా జ్యోతి )రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన , క్రీడల శాఖ సౌజన్యంతో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో నెల రోజుల నుండి నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం లో పాల్గొంటున్న సుమారు 80 మంది విద్యార్థులకు కరీంనగర్ లోని రాఘవేంద్ర హాస్పిటల్ డాక్టర్ గాజర్ల శరత్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ టి. వెంకటేశ్వర్లు 35 వేలరూపాయల స్పోర్ట్స్ టీ షర్ట్స్ క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ లో మంచి క్రీడాకారులుగా రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి లో పాల్గొన్నట్లైతే మా హాస్పిటల్ తరుపున మరిన్ని క్రీడాకారులుకు అన్నీ రకాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమాల్లో వ్యాయామ ఉపాధ్యాయులు సాన బాబు, మామిడి శ్రీనివాస్, కర్ల నరేష్, స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు యం రాజు, సీనియర్ క్రీడాకారులు దుర్శేటిబాలయ్య ,మామిడి సంజీవ్, దాసరి శివరామ్, కేసరి బాబు, ఒగ్గు మధు పైసా మోజీష్, నాంపల్లి అరవింద్,గోర్రె విక్కి, యాస నిఖిల్, సన్ని, ప్రవీణ్, పవన్, బాషా,రఘు, నవీన్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వాహన పన్నును చెల్లించాలి

### జిల్లా రవాణా అధికారి పి. రంగారావు

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –31: జిల్లాలోని వాహనదారులందరూ సకాలంలో వాహన పన్ను చెల్లించాలని జిల్లా రవాణా అధికారి పి. రంగారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు వాహనపన్నును సకాలంలో రవాణా శాఖకు చెల్లించాలని, వాహన పన్నులు సకాలంలో చెల్లించని యెడల వాహన తనిఖీలలో భాగంగా పట్టుకుంటే చెల్లించాల్సిన వాహన పన్నుపై అపరాధ రుసుము మొదటి నెల 50 శాతం, రెండవ నెల 100 శాతం, మూడవ నెల 200 శాతం అదనంగా వసూలు చేయబడుతుందని జిల్లా రవాణా అధికారి పి.రంగారావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నివారించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

### ప్రపంచం పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టం పై అవగాహన కలిగి ఉండాలి





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –31: మన ఆరోగ్యానికి తీవ్రంగా హానికరమైన పొగాకు వాడకాన్ని నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పొగాకు వ్యతిరేక దినోత్సవం నేపథ్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రంగంపల్లి మీదుగా కమాన్ వరకు, కమాన్ నుంచి మళ్లీ పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం పొగాకు వ్యతిరేక దినోత్సవం థీమ్ అయిన పొగాకు సంస్థల జోక్యం నుండి పిల్లలను రక్షించడం దిశగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సమస్యల్లో ఒకటి ధూమపానం, పొగాకు వాడకమని అన్నారు. ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు మరెన్నో కారణంగా చాలా మంది ఈ అలవాటును ఎంచుకుంటారని, ఎవరైనా సిగరెట్ తాగినప్పుడు, వారు తమను తాము మాత్రమే కాకుండా చుట్టుపక్కల వారందరికీ హాని చేస్తారని అన్నారు .పొగాకు వాడకం మానవ శరీరంపై అనేక దుష్ప్రభావాలను చూపుతుందని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల నిషేద చట్టం పై అవగాహన కలిగి అందులోని నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, పొగాకు ఉత్పత్తుల నిషేద చట్టాల ప్రకారం బహిరంగ ప్రదేశాలలో పొగాకు సేవించడం నిషేధమని అతిక్రమించిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే బడుతుందని అన్నారు. విద్యాలయాల చుట్టూ 100 గజముల లోపు పొగాకు సేవనం, ఉత్పత్తులపై అమ్మకం నిషేదమని, అతిక్రమించిన వారిని జరిమానా,18 సంవత్సరాల లలోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తుల అమ్మకం, వారిచే అమ్మించడం నిషేదం అని, ప్రతి పొగాకు ఉత్పత్తులపై నిర్ణీత ఆరోగ్య హెచ్చరికలు ఉండవలెననీ, పొగాకు ఉత్పత్తు లో గల నికోటిన్ దాని మోతాదు సూచించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. పొగాకు ఉత్పత్తులు ధూమపానం ద్వారా గాని లేదా నోటి ద్వారా గాని ఏ విధంగా సేవించిన ప్రమాదకరం వీటి వలన క్యాన్సర్ వ్యాదికి గురి అయ్యే అవకాశం ఎక్కవని, అందుకే మన జిల్లా ప్రజలకు పొగాకు వాడకం వలన కలిగే నష్టాలను అర్థం చేసుకొని పొగాకు వాడటం అలవాటు ఉన్నవారు, పొగాకు మానేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అనంతరం వైద్యారోగ్య సిబ్బందిచే పొగాకు ఉపయోగించం అని, పొగాకు వాడకాన్ని నిరోదించుటకు ప్రేరేపిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రామ్ అదికారి (ఎన్.సి.డి)డా. ఆర్. రాజమౌళి, జిల్లా కన్వీనర్ (ఐ.ఆర్.సి.ఎస్) కావేటి రాజగోపాల్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డా. శ్రవణ్, డా. మమత,డా.స్వప్న, యం.ఎల్.హెచ్.పి. లు, డా.అభినయ్, డా. కీర్తన, డా. స్వాతి, యస్. వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమో టి. రాజేశం, తిరుపతి రెడ్డి, ఎన్.సి.డి. ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ లు, శ్రీ యం. సాంబయ్య, యం.పి.హెచ్. ఇ.ఒ లు రాగినేడు, రాఘవాపూర్ యం.ఎల్.హెచ్.పి.లు, సూపర్ వైజర్ లు, ఎఎన్ఎమ్ లు ఆశలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలి

### ఈ నెల లోనే సింగరేణి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలి

### ఏఐటియుసి అధ్యక్షకార్యదర్శులు సీతా రామయ్య, రాజ్ కుమార్



గోదావరిఖని, మే 31 (ప్రజా జ్యోతి) అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్ష,కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం గోదావరిఖని లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటి సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.సింగరేణి లో గని ప్రమాదాలను నివారించేందుకు యాజమాన్యం కఠిన రక్షణ చర్యలు చేపట్టి కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరారు.ఇటీవలే కాలంలో గని ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని, వారి కుటుంబ సభ్యులు పెద్ద దిక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గని ప్రమాదాలు జరుగకుండా పటిష్టమైన రక్షణ చర్యలు యాజమాన్యం చేపట్టకపోవడం వల్ల కార్మికులు గని ప్రమాదాల్లో మరణిస్తున్నారని ఆరోపించారు. యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలు విలువైనవని యాజమాన్యం గుర్తించాలని సూచించారు. సింగరేణి కార్మికులకు బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి కి ఇవ్వాల్సిన దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకుండా నిలిపివేయడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోయారు. ఈ బకాయిలను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల సొంత ఇంటి పథకం అమలు చేయాలని, కంపెనీ కి వచ్చిన లాభాలను ప్రకటించి ఈ నెలనే 35 శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పెర్క్స్ పై ఆదాయపు పన్ను ను కోల్ ఇండియా లాగా యాజమాన్యం చెల్లించాలని, యూనియన్ బలోపేతానికి నాయకులు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మౌనం పాటించి పాటించి ఇటీవల కాలంలో గని ప్రమాదాలలో మరణించిన కార్మికులకు నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్ ప్రకాశ్, మిట్టపల్లి వెంకట స్వామి, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, సీనియర్ నాయకులు శేషయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి రావు, వీరభద్రం, మడ్డి ఎల్లా గౌడ్ నాయకులు ముస్కె సమ్మయ్య, కే.స్వామి, ఆరెల్లి పోషం తో పాటు అన్ని బ్రాంచిల కార్యదర్శులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల ఏర్పాటు ఇంకెప్పుడు?

### మండలంలో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

### అభివృద్ధిని నోచుకోని శంకరపట్నం మండలం

### పలుమార్లు వినతులు ఇచ్చిన పట్టించుకోని పాలకులు

### ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్



శంకరపట్నం, మే 31(ప్రజా జ్యోతి) శంకరపట్నం మండలంలో కేశపట్నం లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పలుమార్లు వినతులు ఇచ్చిన పాలకులు పట్టించుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్ అన్నారు.ఆయన మాట్లాడుతూ.. శంకరపట్నం మండల అభివృద్ధికి నోచుకోలేదని మండలంలో జూనియర్ కళాశాల మరియు గురుకుల హాస్టల్ ను మంజూరు చేయాలని గత ప్రభుత్వ ఎమ్మెల్యే ను మరియు ప్రస్తుత ఎమ్మెల్యే ను కోరడం జరిగిందని కాని ఇప్పటివరకు సరైన స్పందన లేదని శంకరపట్నం మండల కేంద్రంలో సుమారు 25 గ్రామాల నిరుపేద విద్యార్థులు పదవతరగతి ఆపై చదువులకు దూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుందని సారిగా బస్సులు అందుబాటులో లేకుండా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత ప్రభుత్వం వల్ల విద్యార్థులకు ఏ మాత్రం ప్రయేజనం జరగలేదని విద్యార్థులను విస్మరించిన ప్రభుత్వం బిఆర్ఎస్ అన్ని ఇప్పుడు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ప ట్టించుకోవాల ని ఇప్పుడున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే గారు స్పందించి మండలంలో జూనియర్ కళాశాల మరియు గురుకుల హాస్టల్ ను మంజూరు చేయాలని కనకం సాగర్ కోరారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.



## మృతుడి కుటుంబానికి 6000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత

జమ్మికుంట, మే31( ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన తాటికొండ రాజ మొగిళి గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు.. ఈ విషయం తెలుసుకున్న పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా మృతుడి కుటుంబానికి శుక్రవారం 6000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.. ఈ సందర్భంగా పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు ఎవరైతే ఉంటారో వారికి చేయూతని చ్చేందుకు తన వంతు సహాయం చేస్తానని పేర్కొన్నారు.. అదేవిధంగా గ్రామంలో గతంలో మాదిరిగానే గ్రామ అభివృద్ధికి దోహదపడుతానని పిఎంకె ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు.. దీంతోపాటుగా గ్రామస్తుల సహకారం ప్రజల అండదండలతో మరిన్ని సేవలు చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, గిరవేన బిక్షపతి యాదవ్, కొల్లూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ పి విద్యాసాగర్ రెడ్డి



వేములవాడ, మే 31: వేములవాడ రాజన్నను తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ పి విద్యాసాగర్ రెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి ఎంతో ప్రీతికరమిన కోడే మొక్కు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి మండపంలో వారికి వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ లడ్డు ప్రసాదం, స్వామి వారి చిత్రపటం అందజేశారు. వారి

## నిందితునిని శిక్షించాలని పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా



ఎల్లారెడ్డిపేట, మే 31 ప్రజా జ్యోతి: వీర్నపల్లి మండలంలోని బాబాయి చెరువు తండా గ్రామానికి చెందిన బానోతు మమత (21) గురువారం అనుమానాస్పదంగా ఉరి పెట్టుకొని మృతి చెందగా తమ కూతురిని ప్రేమించిన వ్యక్తి మరొకరితో కలిసి ఉరివేసి చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారని నిందితులను వెంటనే తమకు అప్పజెప్పాలని నిరసిస్తూ శుక్రవారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ముందు గంట పాటు ధర్నా చేశారు. స్థానిక పోలీసులు విచారణ చేస్తామని హామీ ఇచ్చిన కూడా ధర్నా రాస్తారోకో విరమించలేదు. సమాచారం అందుకున్న సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి ఎల్లారెడ్డిపేటకు చేరుకొని బాధితులతో మాట్లాడి విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

# రైతన్నలు నకిలీ విత్తనాలతో మోసపోవద్దు

**జోరుగా నకిలీ విత్తనాల చెలామణి**
**విత్తన కొనుగోలు సమయంలో రసీదు పొందాలి**
**విత్తన సంచులు చిరిగినా, రంధ్రాలు ఉన్నా కొనద్దు**
**ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లో విత్తనాలు కొనాలి**
**నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు**
**నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**





జమ్మికుంట, మే31( ప్రజా జ్యోతి): వానలు కురుస్తుండదంతో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. దేశానికి అన్నం పెట్టె రైతన్నకు ఒకటే ఆశ.. పంట దిగుబడి బాగా ఉండాలనుకుంటారు. దీనికి గాను రైతులు జర జాగ్రత్తలు పాటించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ రైతులకు సూచిస్తున్నారు. జాగ్రత్తలు తీసుకోకపోతే తేరుకోలేని నష్టాన్ని చవి చూడవలసి వస్తుందని, ఏది మంచిదో, ఏది నకిలీదో అర్థం కాని విధంగా విత్తనాల ప్యాకెట్స్ ఉంటున్నాయని వొడితల ప్రణవ్ పేర్కొన్నారు..విత్తనాల బెడద రైతులకు సవాల్‌గా మారింది. కొందరు కేటుగాళ్ల కారణంగా ఆరుగాలం శ్రమించి అరక దున్ని విత్తనాలు వేసిన అన్నదాతలకు అగచాట్లు తప్పడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాలని అన్నారు. అంతేకాదు అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఆచరించినప్పుడే సాగులో సంపూర్ణ విజయం సాధ్యమవుతుంది. అనుకున్న దానికంటే ఎక్కువ దిగుబడులు సొంతం చేసుకోవచ్చు. వానకాలం సీజన్ ప్రారంభంలోనే రైతులు అప్రమత్తంగా ఉండి సాగు మొదలు పెట్టాలి. ఏదో ఒక విత్తనాలు కొని, ఇచ్చి పచ్చి దుక్కిలో వేసుకుంటే అవి మొలకలు రాక అదును దాటిపోయి ఆ ఏడాది వ్యవసాయమే ప్రశ్నార్థకం కావచ్చు. అందుకే అన్నదాతలు వ్యవసాయ పద్ధతులు పాటించాలని సూచిస్తున్నారు..

**మాయ మాటలను నమ్మొద్దు**

వర్షాలు కురిస్తే చాలు రైతుల్లో హడావిడి మొదలవుతుంది. రోహిణి కార్తెలో విత్తనాల కోసం రైతులు డీలర్ల దుకాణాల వద్దకు పరుగులు పెడతారు. పలు విత్తన కంపెనీలు డీలర్లకు ఆఫర్లు ప్రకటిస్తాయి. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. ఫొటోలు చూపించి ఆఫర్ల ఆశ చూపి వివిధ పట్టణాలకు కంపెనీవారు రైతులను తీసుకుపోవడం, గ్రామాల్లో తిరుగు తూ విత్తన ప్యాకెట్లు బుక్ చేసుకోవడం చేస్తుంటారు. వాటికి దూరంగా ఉండడం మంచిదని వొడితల ప్రణవ్ అన్నారు.

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు**

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు నష్టం వాటిల్లకుండా ఎప్పటికి అప్పుడు అధికారుల సహాయంతో చర్య లు తీసుకుంటున్నామని అయిపప్పటికి కొందరు గ్రామా ల్లో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు మీకు అందుబాటులో ఉన్న వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలని వొడితల ప్రణవ్ అన్నారు... పక్క జిల్లా, రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాలు అమ్మినచో సమాచారం ఇవ్వాలి. తొందరపడి లైసెన్స్ డీలర్ దగ్గర కాకుండా, ఇతరుల దగ్గర, ప్రభుత్వ అనుమతి లేకుండా అమ్మేవారి దగ్గర విత్తనాలు తీసుకొని ఇబ్బంది పడకూడదని రైతులకు సూచించారు.. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మిన సహకరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారి షాప్ లైసెన్స్ కూడా రద్దు చేస్తామని అన్నారు.

# వొడితల ప్రణవ్ నాయకత్వంలోనే పని చేయాలి

**పార్టీ కోసం కష్టపడి పని చేస్తే పదవులు వస్తాయి**
**కాంగ్రెస్ సీనియర్ నాయకులు మ్యాకల తిరుపతి, కొలిపాక శంకర్**



హుజూరాబాద్ / ప్రజా జ్యోతి : హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గానికి ఇంచార్జీగా వ్యవహరిస్తున్న వొడితల ప్రణవ్ నాయకత్వంలోనే నాయకులు, కార్యకర్తలు పని చేయాలని, క్రమశిక్షణతో పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకల తిరుపతి, కొలిపాక శంకర్ లు అన్నారు. గురువారం తిరుపతి, శంకర్ లు మాట్లాడుతూ...హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ కు నాయకత్వ సమస్యతో తల్లడిల్లి పోతున్న తరుణంలో ఎడారిలో గుక్కెడి నీళ్లు లభించిన విధంగా వొడితల ప్రణవ్ ఆపత్కాలంలో నియోజకవర్గ పార్టీ బాధ్యతలు స్వీకరించడం ఆయనకు కత్తి మీద సాము లాంటిదేనన్నారు. ప్రణవ్ బాధ్యతలు స్వీకరించడానికి ముందు జరిగిన ఎన్నికలలో హుజూరాబాద్ నుండి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం మూడంటే మూడు వేల ఓట్లు మాత్రమే లభించడం నాడు సిగ్గుచేటుగా అనిపించిందని... ఆ ఎన్నికల్లో ఎదురైన పరాభవం బయటకు చెప్పుకోలేక చాలా మంది కార్యకర్తలు మనోవేదనను అనుభవించారని గుర్తు చేశారు. అలాంటి సమయంలో వొడితల ప్రణవ్ నాయకత్వంలో ఇక్కడి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవంగా తీసుకువచ్చి మొన్నటి శాసన సభ ఎన్నికల్లో ప్రత్యర్థులను ముచ్చెమటలు పట్టిస్తూ రికార్డు స్థాయిలో 56 వేల ఓట్ల మైలురాయిని చేరుకున్న ఘనత ప్రణవ్ బాబుకే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో బలం పెంచుతూ ప్రజల కష్టాల్లో ముందుంటూ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్న తరుణంలో జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి లాంటి చీడపురుగులు పార్టీలో తయారవుతుండడం దురదృష్టకరమని, అతడిని శాశ్వతంగా పార్టీ నుండి బహిష్కరించాలని అన్నారు. ఇక ముందు పార్టీలో ఉంటూ సమ్మిరెడ్డి లాగా వ్యవహరించిన నేతలకు ఇదే శాస్తి జరుగుతుందన్న హెచ్చరికలను పార్టీ హైకమాండ్ జారీ చేయాలని కోరారు. ఎంతో మందికి కాంగ్రెస్ లో సముచిత స్థానం కల్పించి తగిన గౌరవం ఇస్తున్నప్పటికీ ప్రత్యర్థుల ప్రలోభాలకు బానిసలా తయారై నీడనిచ్చిన ప్రణవ్ కు వ్యతి రేకంగా ఆరోపణలు చేస్తే సహించేది ఉండదని హెచ్చరించారు. ప్రణవ్ నాయకత్వంలో పని చేయాలని తపనపడే వారికే పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, అలాంటి వారికే పార్టీ పరమైన పదవులు లభించే అవకాశం ఉంటుందని అన్నారు. పాత, కొత్త నాయకులందరూ జిల్లా, నియోజకవర్గ ఇంచార్జీలను గౌరవించాలని, ఎలాంటి పదవులు తెచ్చుకున్న ఇంచార్జీల ఆదేశాలతో పని చేయాలని అన్నారు.

# తెలంగాణ లోగో పై బిఆర్ఎస్ పార్టీ విమర్శలు అర్థరహితం



ఎల్లారెడ్డిపేట మే, 31 ప్రజా జ్యోతి–: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు తెలంగాణ లోగోను కొత్తగా ఆవిష్కరణ చేయాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించడం సిగ్గుచేటని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శుక్రవారం విమర్శించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అనవసరపు రాద్ధాంతాన్ని సృష్టించి ధర్నా చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ అమరవీరుల బలిదానాలకు గుర్తింపుగా తెలంగాణ లోగోను ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నారని నిజాం నవాబుల అధికారిక దర్పానికి చిహ్నంగా ఉన్న చార్మినార్ లాంటి చిత్రాలను పక్కకు పెట్టడంలో తప్పేముందన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన వారిలో సర్వాయి పాపన్న, కొమరం భీం, చాకలి ఐలమ్మ పోరాటాల స్ఫూర్తిని తీసుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ కోసం అమరవీరులైన విద్యార్థుల గుర్తింపును తీసుకువస్తే తప్పేంటని ప్రశ్నించారు. కాకతీయుల శిల్పకళా తోరణాలను తాము వ్యతిరేకించడం లేదని కాకతీయ రాజుల పాలన ఎంతో జనరంజకంగా సాగిందన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీగా మారిందని వారికి ప్రశ్నించే హక్కు కూడా కోల్పోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా కార్యదర్శులు లింగం గౌడ్, వంగ గిరిధర్ రెడ్డి, నాయకులు గంట బుచ్చగౌడ్ చెన్ని బాబు, బండారి బాల్ రెడ్డి, నంది కిషన్ , ఎండి రఫీక్ పందిర్ల శ్రీనివాస్, మెండే శ్రీనివాస్, గుండాటి రామ్ రెడ్డి, సద్ది రాజు, రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.



### మున్నూరు కాపు సంఘం జిల్లా
## ప్రచార కార్యదర్శి గా బండారి బాల్ రెడ్డి

ఎల్లారెడ్డిపేట మే, 31 ప్రజా జ్యోతి రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రచార కార్యదర్శి గా బండారి బాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి గా బండలింగంపల్లి కి చెందిన తడకల దేవరాజు లు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అడ్ హాక్ కమిటీ అధ్యక్షులు అగ్గి రాములు తెలిపారు. అట్టి నియామక పత్రాలను ఇరువురి కి రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షులు బొప్పా దేవయ్య, జిల్లా ప్రదాన కార్యదర్శి శంకర్ , జిల్లా అడ్ హాక్ ఎన్నికల కమిటీ అధ్యక్షులు అగ్గి రాములు కలిసి అందజేసి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా బండారి బాల్ రెడ్డి మాట్లాడుతూ తన ఏకగ్రీవ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య కు , జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, ప్రదాన కార్యదర్శి శంకర్, అడ్ హాక్ కమిటీ ఎన్నికల అధ్యక్షులు అగ్గి రాములు, ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నంది కిషన్, మున్నూరు కాపు కుల బంధువులకు బండారి బాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా మున్నూరు కాపు సంఘం అబివృద్ధికి కుల బంధువుల సమస్యల సాధనకు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సహాకారంతో కృషి చేస్తానన్నారు.

### రాజన్న ఆలయ ఎలక్ట్రికల్ ఏఈడి శేఖర్ పదవీ విరమణ



వేములవాడ, మే 31, (ప్రజాజ్యోతి): వేములవాడ రాజన్న ఆలయ ఎలక్ట్రికల్ ఏఈడి శేఖర్ శుక్రవారం పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఈఓ రామకృష్ణ తన కార్యాలయంలో శేఖర్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సంకేపల్లి హరికిషన్, గౌరవ అధ్యక్షుడు సీరిగిరి శ్రీరాములు, కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్, ఈఈ రాజేష్, ఏఈఓ నవీన్, నమిలకొండ రాజేశ్వర్ ,కట్కూరు వెంకన్నలు శుభాకాంక్షలు తెలిపారు.

### పనులను వేగవంతంగా,నాణ్యతతో నిర్వహించాలి
**కలెక్టర్ యాస్మిన్ భాష**

మల్యాల, మే 31 (ప్రజా జ్యోతి) మల్యాల మండలంలోని రాజారాం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద చేపడుతున్న పనులను శుక్రవారం కలెక్టర్ యాస్మిన్ భాష పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో చేపడుతున్న అన్ని కాంపోనెంట్ పనులు ఒకేసారి ప్రారంభించి పనులు నిర్వహించాలని,పనులను వేగవంతంగా,నాణ్యతతో నిర్వహించాల్సిన బాధ్యత ఆయా యాజమాన్యాలపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,పంచాయతీ రాజ్ ఈఈ రహమాన్,హౌసింగ్ డిప్యూటీ ఈఈ రాజేశ్వర్,ఎంపీడీఓ లు,సంభందిత ఇంజనీరింగ్ అధికారులు,పాఠశాలల ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడలపై దృష్టి సారించాలి









**తల్లిదండ్రులు పిల్లలని చదువుతోపాటుగా క్రీడల్లో ప్రోత్సహించాలి**
**ఎస్పీ అఖిల్ మహాజన్**
**శిక్షణ శిబిరంలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సర్టిఫికేట్స్ అందజేత**

రాజన్న సిరిసిల్ల, మే 31, (ప్రజాజ్యోతి): క్రీడలు మనలో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తిస్తాయని,క్రీడల వల్ల మానాసికొల్లాసంతో పాటుగా శారీరక దృఢత్వం కలుగుతుందని , క్రీడల్లో ఆసక్తి ఉన్న పిల్లలను చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రోస్సహించాలన్ని తల్లిదండ్రులుకు జిల్లా ఎస్పీ సూచించారు. శుక్రవారం రోజున సిరిసిల్ల పట్టణంలోని కొత్తచేరువు వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో సిరిసిల్ల ,వేములవాడ, ఎల్లారెడ్డిపేట్, కొనరావుపేట్ పోలీస్ స్టేషన్లలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత శశిక్షణ శిబిరాల్లో పాల్గొన్నా విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటుగా క్రీడలు ముఖ్యమే అని,జిల్లాలో ఉన్న యువతను క్రీడల వైపు ప్రోత్సాహించేందుకు,చేడు మార్గాల వైపు దారిమల్లకుండా ఉంచేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ, ఎల్లారెడ్డిపేట్, కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నెల రోజుల పాటుగా ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి యోగ, కరేటే, వాలీబాల్, కబడ్డీ,మార్షల్ ఆర్ట్స్,అర్చరీ మొదలగు క్రీడలలో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నారన్నారు.క్రీడల వలన విద్యార్థులలో శారీరక దృఢత్వంతో పాటుగా ఒత్తిడి దూరం చేయడానికి దోహదపడుతుందన్నారు.నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని అన్నారు. విద్యార్థిని,విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను చేరుకోవడానికి నిత్యం కష్టపడాలని, కష్టపడే తత్వమే విజయాల దరికి చేరుస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో క్రమశిక్షణతో,ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. అనంతరం వేసవి శిక్షణ లో భాగంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సిఐలు రఘుపతి, వీర ప్రతాప్, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నియంత్రించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి**
**పొగాకు వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**
**కలెక్టర్ అనురాగ్ జయంతి**



రాజన్న సిరిసిల్ల, మే 31, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో పొగాకు ఉత్పత్తుల వాడకం నియంత్రించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి పొగాకు వ్యతిరేక దినోత్సవం నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో పొగాకు కంట్రోల్ అంశంపై అదనపు కలెక్టర్ పి గౌతమితో కలిసి జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ పొగాకు వాడకాన్ని నియంత్రించేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న బహిరంగ ప్రదేశాల్లో పొగ త్రాగకూడదు అనే స్పష్టమైన బోర్డులను ఏర్పాటు చేయాలని, సమీకృత జిల్లా కలెక్టరేట్ మొదలుకొని వేములవాడ ఆలయం, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు ఆసుపత్రులు మండల కార్యాలయాలు, బస్టాండ్ , ఆలయాలు, మార్కెట్, సినిమా థియేటర్లు మొదలగు జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో జూన్ 15 నాటికి పొగాకు త్రాగకూడదు అనే బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ చివరి నాటికి జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో పొగాకు వాడకం వల్ల కలిగే కష్టాలను విద్యార్థులకు స్పష్టంగా వివరించాలని, పొగాకు ఉత్పత్తులు వాడకం వ్యతిరేకంగా వ్యాసరచన పోటీలు, వివిధ రకాల పోటీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న ఇంటర్ ,డిగ్రీ కళాశాలలో పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వైద్యులు ప్రత్యేక సెషన్స్, కౌన్సిల్లింగ్ నిర్వహించాలని కలెక్టర్ కోరారు. పొగాకు త్రాగే అలవాటున్న వ్యక్తులు ఆ అలవాటు మానుకునేలా సహకారం అందించేందుకు జిల్లాలో డీ అడక్షన్ కేంద్రం, మద్యం పొగాకు వంటి దురలవాట్లు ఉన్న వారి కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన డీ అడక్షన్ కేంద్రం వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పొగాకు ఉత్పత్తుల నిషేద చట్టం –2003 పై అవగాహన కలిగి అందులోని నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, పొగాకు ఉత్పత్తుల నిషేద చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగడం, పొగాకు ఉత్పత్తులపై ప్రచారం , విద్యాలయాల చుట్టూ 100 గజముల లోపు పొగాకు సేవనం, ఉత్పత్తులపై అమ్మకం నిషేదమని,18సం.లలోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తుల అమ్మకం, వారిచే అమ్మించడం నిషేదమని, ఈ నిబంధనలు జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ సుమన్ మోహన్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, డిపిఆర్ఓ వి.శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అభియోగాలను ఖండిస్తున్నాం

**మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు**

మెట్ పల్లి ప్రతినిధి మే 31 (ప్రజా జ్యోతి) : టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అభియోగాలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు జిల్లా ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షుడు కొమ్ముల సంతోష్ రెడ్డిలు మాట్లాడుతు,కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలన్నారు. అభివృద్ధి అంటే షుగర్ ఫ్యాక్టరీ ని మూసి వేయడం, ఇంజనీరింగ్ కాలేజీని తరలించడం, చౌలమద్ది,కొండ్రికల్లా బ్రిడ్జిలను పూర్తి చేయకపోవడం, ఖాదీలో అవినీతి,రైతుల వద్ద కొనుగోలులో క్వింటాలుకు ఐదు నుంచి పది కిలోల కట్టింగులు చేయడం ఇదే నా అభివృద్ధి అంటే అని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. జిల్లాలో రైస్ మిల్ ల అవినీతిపై, అదేవిధంగా అనుమతి లేని వెంచర్ల పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కే చెందుతుందన్నారు. జువ్వాడి కృష్ణారావు పై టిఆర్ఎస్ చేసిన ఆరోపణపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇటువంటి ఆరోపణలు మరో సారి చేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరిస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు రమ్మంటే తప్పించుకుంటూ మా గ్రామ శాఖ అధ్యక్షుడు వస్తాడని మాట్లాడడం సరికాదన్నారు. టిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే మాజీ ఎమ్మెల్యే గాని తాజా ఎమ్మెల్యే గాని చర్చకు వస్తే కాంగ్రెస్ పార్టీ నుండి జువ్వాడి నర్సింగరావు, కృష్ణా రావు లు వస్తారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, అంజిరెడ్డి, బత్తుల భరత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలేటి మహిపాల్ రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ , కేస హరీష్ కుమారు, నాయిని సురేసు, లింబాద్రి, వెంకటేసు, జక్కం భూమేషు, దాసం నాగరాజ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.





### చిత్రకళాకారుడు ఏల్పుల పోచమ్
## ముగింపు సభ ప్రతుల ఆవిష్కరణ

మల్యాల, మే 31 (ప్రజా జ్యోతి) తెలంగాణ ఆణిముత్యం చిత్రకళాకారుడు ఏల్పుల పోచమ్ ముగింపు సభ ప్రతులను మల్యాల అంగడి బజార్ లో సాయంత్రం 7 గంటలకు శ్రీ భక్త మార్కండేయ నాటక కళా మండలి ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఏల్పుల పోచమ్ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 30,700 కిలోమీటర్లు ప్రయాణించి 2410 రోజులు దేశంలోని 28 రాష్ట్రాలు,8 జ్యోతిర్లింగాలు,9 శక్తి పీఠాలు దర్శించి 24 ఫైన్ ఆర్ట్స్ కళాశాలల్లో క్లాసులు నిర్వహించి 6 సంవత్సరాల 6 నెలలు కుటుంబాన్ని వదిలి స్వంత ఖర్చులతో దేశంలోని రాష్ట్రాల ముఖ్య పండుగలు వివిధ సంస్కృతీ సంప్రదాయాలను లైవ్ లో డ్రాయింగ్ వేస్తూ జూన్ 7 న వివేకానంద మెమోరియల్ ట్రస్టు కన్యాకుమారి దగ్గర పర్యటనను ముగిస్తున్నాడని తెలిపారు.

### ప్రశాంతంగా ముగిసిన
## ఇంటర్ సప్లమెంటరీ ప్రధాన పరీక్షలు

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మే – 31: జిల్లాలో ఇంటర్ సప్లమెంటరీ ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు మే 24 తేదీన ప్రారంభమై మే 31 తో ప్రధాన పరీక్షలు ముగిసాయని, జిల్లా వ్యాప్తంగా 16 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరిగాయని తెలిపారు. శుక్రవారం ఉదయం జరిగిన మొదటి సంవత్సరం రసాయన శాస్త్రం, వాణిజ్య శాస్త్రం పరీక్షలు 1660 మంది, సాయంత్రం జరిగిన సెకండ్ ఇయర్ పరీక్షకు 735 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, పోలీస్, వైద్య, ఆరోగ్య, పాఠశాల విద్య శాఖ అధికారులు, సిబ్బందికి, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## హుజురాబాద్ కేంద్రంగా పివి జిల్లాను వెంటనే ప్రకటించాలి

**జిల్లా సాధన జేఏసీ డిమాండ్**

హుజూరాబాద్ / ప్రజా జ్యోతి : హుజురాబాద్ కేంద్రంగా పివి హుజురాబాద్ జిల్లాను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జిల్లా సాధన జేఏసీ స్టీరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం హుజురాబాద్ మునిసిపల్ పార్కులో జరిగింది .ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ బీమోజు సదానందం మాట్లాడుతూ గతంలో హుజురాబాద్ పాత తాలూకా పరిపాలన కేంద్రంగా ఉండేదని హుజురాబాద్ జిల్లా కేంద్రంగా చేసుకొని చుట్టుపక్కల ఉన్న 14 మండలాలను కలుపుకొని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు . 2016లో చేసిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా జరిగిందని కావున రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేస్తున్న జిల్లాల పునర్విభజన పైన చర్చలు జరుగుతున్న నేపథ్యంలో పీవీ నరసింహారావు పేరుతో హుజురాబాద్ జిల్లాగా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాగా ప్రకటించే వరకు జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఐకమత్యంతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు వేల్పుల రత్నం, సైదాపూర్ మాజీ ఎంపీపీ పొడిసెట్టి వెంకట్రాజం, ఆలేటి రవీందర్, కొడిగూటి మొగిలయ్య, తాటిపల్లి రాజన్న, క్యాస రమేష్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, వేల్పుల ప్రభాకర్ , రామ్ సారయ్య ,ఇల్లందుల సమ్మయ్య, రామ్ రాజేశ్వర్, మార్త రవీందర్ , బత్తుల రాజలింగం , సందెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితే తప్ప స్పదించరా?

**11 కెవి విధ్యుత్ వైర్ల లతో ఇక్కట్లు పడుతున్న రైతులు**

మెట్ పల్లి ప్రతినిధి మే 31 ( ప్రజా జ్యోతి) : వ్యవసాయ భూములలో విధ్యుత్ వైర్లు వేలడుతు ప్రమాదాలకు నెలవుగా మారాయి. సంబంధిత శాఖ అదికారులకు గతకోంత కాలంగా పిర్యాదు చేసిన స్పందన లేదని ప్రమాదం జరిగితే తప్ప స్పందిచరా అని రైతులు వాపోతున్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా గ్రామం లో పాలెపు రమేష్ తోటలో చేతుకందెంత ఎత్తులో 11 కెవి లైన్ పోయి వ్యవసాయ పనులకు అడ్డంకులు వస్తున్నయని గత మూడు సంవత్సరాలు గా విద్యుత్ అధికారులకు విన్న వించుకున్న పట్టించుకోవటం లేదని అవేదన చెందుతున్నడు.వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పోల్ ఏర్పాటు చేయ్యలని కోరారు.



# రిటైర్మెంట్ రోజే పెన్షన్ మంజూరు పత్రాలు అందించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే –31: శుక్రవారం రిటైర్మెంట్ పొందిన సమీకృత జిల్లా కలెక్టర్ దఫెదారుకు పెన్షన్ మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అందించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో పదవి విరమణ పొందిన రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ సిహెచ్.రాములు, కలెక్టరేట్ దఫేదర్ జి.మల్లేశం లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ గా సిహెచ్ రాములు అందించిన సేవలు ప్రశంసనీయమని, అనేక ఒత్తిడులను తట్టుకొని ప్రశాంతంగా విధులు నిర్వహించి అనేక ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వానికి అనేక శాశ్వత ఆస్తులను నిర్మించారని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖలో దఫెదారుగా మల్లేశం తన విధులను కట్టుదిట్టంగా నిర్వహించారని, కొత్తగా వచ్చే అధికారులకు క్షేత్రస్థాయిలో పరిస్థితులను క్లుప్తంగా వివరిస్తూఅధికారుల విధి నిర్వహణలో తన సహకారం అందించారని కలెక్టర్ తెలిపారు. మనం ఉద్యోగంలో చేరినప్పుడే మన పదవి విరమణ తేదీ నిర్ణయించ బడుతుందని, ఇన్ని సంవత్సరాల పాటు ప్రభుత్వానికి, ప్రజలకు అందించే సేవలను గుర్తించి సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించుకునేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, నేడు పదవి విరమణ పొందుతున్న సిబ్బంది సి.హెచ్.రాములు, మల్లేశంతో తనకు 25 సంవత్సరాల పరిచయం ఉందని, మల్లేశం మొదటి నుంచి చాలా నిజాయితీతో, దర్పంతో పని చేశారని, దఫేదర్ గా అతను పని చేసిన ప్రతి అధికారి వద్ద సిన్సియర్ గా పని చేశాడని, కార్యాలయంలో జరిగే అంశాలను బయటకి రానీయకుండా గోప్యత పాటించేవాడని అదనపు కలెక్టర్ తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ గా సి.హెచ్. రాములు తన విధులను కట్టుదిట్టంగా నిర్వహించి విజయవంతంగా ఎటువంటి రిమార్కులు లేకుండా పదవి కాలం పూర్తి చేశారని అన్నారు. నేటితో పదవీ కాలం పూర్తిచేసుకొని పదవి విరమణ పొందుతున్న సి.హెచ్.రాములు, మల్లేశం వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవనం గడపాలని, భగవంతుడు వారికి మంచి ఆరోగ్యం, ప్రశాంతత కల్పించాలని కోరుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ సి.హెచ్. రాములు విధి నిర్వహణలో వచ్చే సమస్యలకు త్వరగా స్పందించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేసేవారని అన్నారు. ఓపికగా పనిచేస్తూ ఆశించిన ఫలితాలు సాధించే వారని అన్నారు. రెవెన్యూ శాఖలో అనేక అధికారుల దగ్గర దఫెదర్ గా మల్లేశం విధులను పక్కాగా నిర్వహించారని అదనపు కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందిన తర్వాత సిహెచ్ రాములు మల్లేశం వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడపాలని, మంచి ఆరోగ్యంతో ఉండాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. పదవి విరమణ పొందిన ఆర్&బీ కార్యనిర్వహణ ఇంజనీర్ సిహెచ్. రాములు మాట్లాడుతూ, రోడ్లు భవనాల శాఖ లో కలెక్టర్ గైడెన్స్ తో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేయడం జరిగిందని అన్నారు.

**రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ సిహెచ్.రాములు, కలెక్టరేట్ దఫేదర్ జి.మల్లేశం పదవి విరమణ కార్యక్రమం**





సమీకృత జిల్లా కలెక్టరేట్ నిర్మాణం శంకుస్థాపన దశ నుంచి దాన్ని పూర్తి చేసి ఇదే భవనంలో పదవి విరమణ పొందడం సంతోషంగా ఉందని తెలిపారు. విధి నిర్వహణలో తన విధులను సక్రమంగా నిర్వహించడంలో సహకరించిన ఉన్నతాధికారులకు, తోటి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ పొందుతున్న దఫేదారు మల్లేశం మాట్లాడుతూ, 1982 జనవరి 1న ప్రభుత్వంలో విధులకు చేరడం జరిగిందని, గత 42 సంవత్సరాల కాలంగా విధులు నిర్వహిస్తున్నానని అన్నారు. తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు వివిధ స్థాయి అధికారుల వద్ద విధులు నిర్వహించడం జరిగిందని, నలుగురు సీఎంల వద్ద కూడా డిప్యూటేషన్ లో విధులు నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం రెవెన్యూ శాఖలో పదవీ విరమణ పొందుతున్న దఫెదారుకు జిల్లా కలెక్టర్ పెన్షన్ మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,జిల్లా రవాణా శాఖ అధికారి పి.రంగారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి, డి.ఆర్.డి. ఓ. రవీందర్, సి.పి. ఓ. రవీందర్, పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**
**వేములవాడలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ**





రాజన్న సిరిసిల్ల, మే 31, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత విత్తన, ఎరువుల దుకాణదారులు, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేములవాడ టౌన్ లో గల మన గ్రోమోర్ సెంటర్, శ్రీ లక్ష్మి ఎరువుల విత్తనాలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విక్రయాల నిర్వహణను, రిజిస్టర్ లను ,స్టాక్ వివరాలు కలెక్టర్ పరిశీలించారు. వానాకాలం 2024 పంటలకు జిల్లాలో అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు గానే స్టాక్ పెట్టుకుని రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నదని, మన జిల్లాలో సైతం ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మేర ఎరువుల నిలువలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎరువుల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మకూడదనీ, అమ్మినచో కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులకు సరిపోయే పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తే పీడీ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఏఓ సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

# క్రీడాకారులకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం అందిస్తాం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఆది**

వేములవాడ, మే 31, (ప్రజాజ్యోతి): క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో లయ క్లబ్ వారి 30 వార్షికోత్సవం పునస్కరించుకొని వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మరణించిన సీనియర్ క్రీడాకారుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి సరదాగా కబడ్డీ ఆడారు. వారు మాట్లాడుతూ లయ క్లబ్ వారికి 30వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ముఖ్యం, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని అన్నారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీ పడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించేలా ప్రోత్సహించాలని అన్నారు. క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా,ఆరోగ్యంగా దృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు. మన ప్రాంతంలో కబడ్డీ అంటే నూకలమర్రి, చెక్కపల్లి, సనుగుల వాలీబాల్ అంటే రుద్రంగి గుర్తుకు వచ్చేదని అన్నారు. గతంలో కబడ్డి తో పాటు వాలీబాల్ అడేవాడినని గుర్తు చేశారు.. రానున్న రోజుల్లో మన ప్రాంతాల్లో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడానికి నా నా వంతు పాత్ర పోషిస్తానన్నారు.. క్రీడాకారులకు ప్రభుత్వం తరపున తగిన ప్రోత్సాహం లభించేలా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.. వేములవాడ లో త్వరలోనే మినీ స్టేడియం క్రీడాకారులకు అందుబాటులోకి రానుందని అన్నారు.. క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

